ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-1, (Jan/Feb/Mar), 2026

# రామాయణం - వ్యక్తిత్వ వికాస నందనవనం

కొప్పిశెట్టి కుశరాజు

పరిశోధక విద్యార్థి, తెలుగు శాఖ, ఆంధ్ర విశ్వకళాపరిషత్, విశాఖపట్నం, ఆంధ్ర ప్రదేశ్

Received: 15/02/2026
Article Accepted: 24/03/2026
Published Online: 26/03/2026
DOI:10.53414/Sahithyatharangini.2026.3.1.211

**సారాంశం**

రామాయణం భారతీయ సంస్కృతి, సాహిత్యం మరియు నైతిక విలువలకు ఆదర్శప్రాయమైన మహాకావ్యం. ఇది కేవలం శ్రీరాముని జీవిత గాథ మాత్రమే కాకుండా, మానవుని వ్యక్తిత్వ వికాసానికి మార్గదర్శకంగా నిలిచే జీవన వేదం. రామాయణంలోని పాత్రలు, సంఘటనలు మరియు ఘట్టాలు ధర్మం, సత్యం, వినయం, త్యాగం, క్రమశిక్షణ, కుటుంబ బంధాలు, సామాజిక బాధ్యత వంటి ఉన్నత విలువలను బోధిస్తాయి. శ్రీరాముని ఆదర్శ జీవనం, సీతారాముల దాంపత్య అనుబంధం, అన్నదమ్ముల మధ్య ప్రేమ, హనుమంతుని సేవాభావం, కైకేయి–మంథర ఘట్టం ద్వారా నేర్చుకోవాల్సిన జీవిత పాఠాలు వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయి. నేటి సమాజంలో నైతిక విలువలు క్షీణిస్తున్న నేపథ్యంలో యువతలో సద్గుణాలు, బాధ్యతాయుతమైన ప్రవర్తన మరియు సమాజ శ్రేయస్సుపట్ల అవగాహన పెంపొందించడంలో రామాయణం కీలక పాత్ర పోషిస్తుంది. అందువల్ల రామాయణాన్ని వ్యక్తిత్వ వికాస కల్పవృక్షంగా పరిగణించవచ్చు.

**ముఖ్య పదాలు:** రామాయణం ,వ్యక్తిత్వ వికాసం ,నైతిక విలువలు ,ధర్మాచరణ ,ఆదర్శ జీవనం

## 1.పరిచయం:

రామాయణం హిందూ సంస్కృతిలోనూ, భారతీయ వాఙ్మయంలోనూ అత్యంత ముఖ్యమైన, పవిత్రమైన మహాకావ్యం. రామాయణం 'ఆదికావ్యం' అని, ఈ వాల్మీకి మహర్షిని 'ఆదికవి'అని పిలుస్తారు. శ్రీరాముని యొక్క ప్రయాణమే రామాయణం.రామాయణం కేవలం ఒక ఇతిహాసం మాత్రమే కాదు, అది మానవ జీవితానికి అవసరమైన ధర్మాలను, ఆదర్శ గుణాలను బోధించే ఒక గొప్ప జీవన వేదం.రామాయణం సర్వోన్నతమైన ఒక ప్రాచీన గ్రంథం.రామాయణం ప్రాచీన గ్రంథం అయినప్పటికీ

ఇందులోని సన్నివేశాలు సంఘటనలు,అంశాలు ఎప్పటికి కొత్తగా కనిపిస్తాయి.మానవాళికి సందేశాన్ని ఇచ్చే అద్వితీయమైన గ్రంథం రామాయణం. సకల సద్గుణ సంపన్న పాత్రలు కలిగిన రామాయణం ప్రస్తుతం సమాజానికి ఆవశ్యకము. రామాయణంలో రామచంద్రుని చరిత్ర ఉంది. కేవలం చరిత్ర మాత్రమే కాదు మానవుడు అప్పటికీ ఇప్పటికీ ఎప్పటికీ ఎలా నడుచుకోవాలనే సన్మార్గం ఇందులో బోధించబడింది. ఇంకా చెప్పాలంటే రామాయణం మన ప్రాచీన భారతదేశ చరిత్ర. మానవుడు ఆచరించాల్సిన ధర్మాలకు నియమాలకు అది నిలయం. శ్రీరాముడు సకల సద్గుణ సంపన్నుడు.ఆయన ధర్మానికి ప్రతిరూపం.సత్యానికి దీపం. ఒక వ్యక్తి భూమి మీద ఏ విధంగా ఉన్నతమైన విలువలతో జీవించాలో తెలియ చెప్పడానికి రాయబడిన శ్రీరాముని చరిత్రయే రామాయణం.రామాయణంలో సన్నివేశాలు పాత్రలు నేటి సమాజానికి ఏ విధంగా ఆదర్శప్రాయంగా నిలుస్తాయో తెలుసుకుందాం.

రామాయణం ద్వారా తెలుసుకోవాల్సిన,నేర్చుకోవాల్సిన నీతి,నైతిక విలువలు, కుటుంబ సామాజిక బాధ్యతలతో పాటుగా సోదరుల మధ్య ఉండాల్సిన ప్రేమ, భర్త పట్ల భార్య అనురక్తి,భార్యయందు భర్త అనురాగం, తల్లిదండ్రులు పట్ల పిల్లల బాధ్యత, ధర్మనిష్ట, సత్యభాషణం మొదలైన ఎన్నో విషయాలు రామాయణంలో కలవు.విలువలు దిగజారుతున్న తరుణంలో పిల్లలకు యువతరములో నైతికతను పెంపొందించడానికి రామాయణం బోధించడం నేడు చాలా అవసరం. వ్యక్తి తనను తాను ఎలా సంస్కరించుకోవాలి, కుటుంబం సమాజ పట్ల బాధ్యతగా ఎట్లా జీవించాలి, పెద్దలు, గురువులు ,స్నేహితులు, బంధువులు పట్ల ఎలా నడుచుకోవాలనే సమస్త జ్ఞానం రామాయణం మనకు అందిస్తుంది.

## 2.వ్యక్తిత్వ వికాస కల్పవృక్షం రామాయణం:

### 2.1 శ్రీరాముడు - త్రిగుణములు:

శ్రీరాముడు రాక్షస సంహారానికై విశ్వామిత్రుడు వెంట వెళుతూ మూడు విషయాలు ఆచరించాడు. తాటకి, అహల్య, సీత పట్ల మూడు విధాలుగా ప్రవర్తించాడు.

తాటకిని సంహరించాడు

అహల్యను సంస్కరించాడు

సీతను స్వీకరించాడు

పై ముగ్గురు స్త్రీలు మూడు రకాలైన తమో, రజో, సత్వ గుణాలకు ప్రతీక. తమోగుణం కలిగిన వ్యక్తులు మంచి చెడుల మధ్య విచక్షణ జ్ఞానం లేకపోవడం, బద్ధకం, అలసత్వం, బాధ్యతరాహిత్యంగా

ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-1, (Jan/Feb/Mar), 2026

వ్యవహరించడం, నిరాశ నిస్పృహలు,భయం, కోపం మొదలైన దుర్మార్గపు ఆలోచనలతో కలిగి ఉంటారు. రజోగుణం కలిగిన వ్యక్తులు లౌకిక సుఖాల పట్ల వ్యామోహం, భోగభాగ్యాలు, అధికారం, కీర్తిప్రతిష్టల పట్ల కోరికలు, ఎప్పుడు ఏదో ఆలోచన, ఆందోళన అసంతృప్తి,అశాంతి ఇలాంటి లక్షణాలతో ఉంటారు. సత్వగుణం నిర్మలమైనది. సత్వ గుణం కలిగిన వ్యక్తులు ప్రశాంతంగా, ధైర్యంగా, ఉపకార బుద్ధితో మంచి ఆలోచనలు,సత్యనిష్ట, ధర్మబద్ధమైన జీవనం ఇతరుల పట్ల జాలి, దయా, కరుణ, కలిగి ఉండడం, ఇంద్రియ నిగ్రహం కలిగి ఉండడం వంటి లక్షణాలను కలిగి ఉంటారు. అయితే మనము ఈ సన్నివేశంలో రాముని ప్రవర్తన నుండి నేర్చుకోవాల్సింది ఏమిటంటే మనలో ఉన్న తమోగుణ లక్షణాలను తాటకిని వలె సంహరించుకోవాలి. రజోగుణ లక్షణాలను అహల్యను సంస్కరించిన మాదిరిగా చిన్న చిన్న దోషాలు ఉంటే మార్పు చేసుకొని ఉన్నతమైన మార్గంలో ప్రయాణించడానికి ప్రయత్నించాలి. చివరిగా సత్వగుణాలను సీతను స్వీకరించినట్టుగా మన జీవితంలోకి స్వాగతించాలనే గొప్ప సందేశం ఈ సన్నివేశం తెలియజేస్తుంది.

### 2.2. శివధనుర్భంగం :

లోక పావని అయిన సీతమ్మను స్వయంవరంలో పొందడానికి దేవ దానవులు వచ్చారు. తమ బలపరాక్రమలతో అహంకారంతో శివధనస్సు ఎత్తడం ఒక లెక్క అంటూ గర్వంతో విర్రవీగారు. శివధనుర్భంగం కావించడం కాదు కదా, శివధనస్సును ఎత్తడంలో కూడా అందరూ విఫలమయ్యారు.కానీ శ్రీరామచంద్రుడు ఇది శివుని యొక్క ధనస్సు కావున దానికి నమస్కరించి,దానికి ఇవ్వాల్సిన గౌరవం ఇచ్చి, వినయంతో గురువుల ఆజ్ఞను పాటిస్తూ, పని మీద శ్రద్ధ పెట్టి పవిత్రమైన ఆత్మతో ఆ శివధనస్సును ఎక్కుపెట్టాడు. సఫలీకృతమయ్యాడు.

ఇక్కడ మనం నేర్చుకోవాల్సింది ఏమిటంటే బలపరాక్రమాలు, గర్వం, అహంకారం కంటే వినయం,సంస్కారం, ఆత్మవిశ్వాసం ధర్మము మాత్రమే శాశ్వత విజయాలకు కారణం అవుతాయని ఈ ఘట్టం తెలియజేస్తుంది. ఏదైనా ఒక లక్ష్యం కోసం మనం ప్రయత్నిస్తున్నప్పుడు ఆ పనిని గౌరవించి చేయాలి. శ్రీకృష్ణుడు భగవద్గీతలో "ఫలితం గురించి ఆశించకుండా పూర్తి శ్రద్ధ పని మీదే పెట్టు ఫలితం అదే వస్తుంది" అన్నట్టుగా మన పని పట్ల పూర్తి ఏకగ్రత శ్రద్ధ ఉంటే రావాల్సిన ఫలితాలు తప్పకుండా వస్తాయి. ఎంతటి ప్రతిభ ఉన్న పెద్దలు పట్ల గౌరవం, పని పట్ల నిబద్ధత, గురువుల మార్గదర్శకత్వం ఉంటే అనుకున్న లక్ష్యాన్ని సాధించడం సులభతరం అవుతుంది. అసాధ్యం అనుకున్న ఏ పనినైనా పట్టుదల, ఆధ్యాత్మిక చింతన మరియు ఏకాగ్రతలతో సాధించవచ్చు. మనలో పవిత్రమైన ఆలోచనలు ఉంటే పంచభూతాలు మన

లక్ష్యానికి సహకరిస్తాయి.మన శక్తికి బలానికి పరాక్రమానికి వినయ విధేయతలు గౌరవభావం తోడైతే విజయాలు సిద్ధిస్తాయనే సందేశం ఈ శివ ధనుర్భంగా ఘట్టం మనకు తెలియజేస్తుంది.

**2.3 : రాముని పట్టాభిషేకం - తండ్రి మాట :**

దశరధుడు రాముడిని రాజును చేయదలచి ఆ రాత్రి తన మందిరంకు రాముడిని పిలిచి నాయన! రామ రేపు ఉదయం నీకు పట్టాభిషేకం సిద్ధంగా ఉండు అన్నప్పుడు రాముని పెదవులపై ఏ విధమైన చిరునవ్వు ఉందో ఆ తర్వాత రోజు ఉదయం రామా నువ్వు 14 సంవత్సరాలు వనవాసం చేయాలన్నప్పుడు కూడా అదే చిరునవ్వు అతని ముఖంలో ప్రతిబింబించింది. తండ్రి ఇచ్చిన మాటను నిలపడం తన బాధ్యతగా భావించాడు రాముడు. అంతేకానీ తండ్రి పైన కానీ,తల్లి కైకయి పైన కానీ తమ్ముడు భరతుడు పై కానీ కోపం పెంచుకోలేదు. పైగా తండ్రికి ఇచ్చిన మాట నెరవేర్చడం అదృష్టంగా భావించాడు.

ఈ సన్నివేశం నుండి మనం నేర్చుకోవాల్సింది ఏమిటంటే పెద్దలు కుటుంబం పట్ల గౌరవభావం, ఆడిన మాట తప్పకపోవడం ఎంత ముఖ్యమో రాముడి పవర్తన చూపుతుంది. అలాగే తన వాళ్ల కోసం కుటుంబం కోసం రాముడు తన పదని అధికారాన్ని త్యాగం చేశాడు. జన్మనిచ్చిన తల్లిదండ్రులు, తోబుట్టువులు కోసం ఎంతటి త్యాగానికి అయినా వెనకాడకూడదు అనే తత్వాన్ని తెలియజేస్తుంది ఈ ఘట్టం.విజయాలు ఆనందాలు అధికారాలు సుఖాలు సంతోషాలు మనల్ని వరించినప్పుడు పొంగిపోకుండా,ఓటమి దుఃఖాలు సమస్యలు కష్టాలు మనల్ని చుట్టుముట్టినప్పుడు కృంగిపోకుండా రాముని వలె కష్టసుఖాలను సమానంగా స్వీకరించాలని స్థితప్రజ్ఞతో ముందుకు సాగాలని,అప్పుడే మనిషి ప్రశాంతంగా జీవించగలడు అనే సందేశం ఈ ఘట్టం ద్వారా మనకి తెలియ వస్తుంది.

**2.4 మందర మాట కైకేయి పాలిట శాపం :**దశరధుడికి యుద్ధ సమయంలో కైకేయి సహాయం చేసిందని వరాలిచ్చాడు. రాముని పట్టాభిషేకం సమయంలో కైకే మందర మాట విని ఆ వరాలు అడిగింది. దానివల్ల రాముని వనవాసం,దశరధుని మరణం, కొడుకైనా భరతుడు దూరం కావడం, కైకే ద్వేషించబడడం ఇలా ఎన్నో అనర్థాలు జరిగాయి.

మన సమాజంలో మందర లాంటి మనుషులు ఉంటారు.వారు నిత్యం మనకి మంచి చేస్తున్నట్టే కనిపించిన వారు ఎప్పుడు మన ఓటమిని, చెడునే కోరుకుంటారు.సమాజంలో లేదా కుటుంబాలలో సుఖసంతోషాలు, ఆనందాలు చూసి ఓర్వలేక, అసూయతో లేనిపోని మాటలు చెప్పి, మనస్పర్థలు సృష్టించే మనుషులు (మంథర లాంటి పాత్రలు) ప్రతి యుగంలోనూ, ప్రతి చోటా ఉంటారు. అలాంటి వారిని

గుర్తించి, వారికి దూరంగా ఉండాలని ఈ ఘట్టం మనల్ని హెచ్చరిక చేస్తుంది. కైకే చాలా మంచి వ్యక్తి కానీ మందర మాటలు విని ప్రభావితం చెంది, విచక్షణ జ్ఞానం కోల్పోయి తీసుకున్న నిర్ణయం కుటుంబంలో ఎన్నో కష్టాలకు అనర్థాలకు దారి తీసింది.కావున మనం చేసే ఒక చిన్న తప్పు మన జీవితకాలపు మంచి పేరును చెరిపేస్తుందని, ఎన్నో కష్టాలను తెచ్చిపెడుతుందని ఈ సన్నివేశం గుర్తు చేస్తుంది.అలాంటి వారితో స్నేహాలు, బంధాలు మన జీవితాన్ని చిన్నభిన్నం చేస్తాయి కాబట్టి అలాంటి వారికి దూరంగా ఉండాలని ఈ సన్నివేశం మనకు తెలియజేస్తుంది.

## 2.5. సీతరాముల అనుబంధం ఆదర్శనీయం

సీతారాములు ఆదర్శవంతమైన దాంపత్యానికి ప్రతీక. శ్రీరాముడు, సీతాదేవిల మధ్య ఉన్న బంధం కేవలం భార్యాభర్తల సంబంధం మాత్రమే కాదు, అది పరస్పరం ఒకరి పట్ల మరొకరికి గౌరవం, ప్రేమ,అనురాగం, అనురక్తి,నమ్మకం, త్యాగం మరియు ధర్మానికి కట్టుబడి ఉండటం, వైవాహిక బంధం గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన ఒక దివ్యమైన ప్రేమానుబంధం . ఒక భార్య భర్త పట్ల ఎలా ఉండాలో సీతమ్మ తల్లియే ఆదర్శం. సీత మిథిలా నగరం, అయోధ్యలో సర్వ సుఖాలను అనుభవించిన కోమలి.కానీ రాముడు వనవాసం సమయం లో చావైన బ్రతుకైనా నీతోనే అంటూ రాముడుతో కలిసి దండకారణ్యానికి నడిచింది.రాముడు వద్దని వారించినా, "రాముడు ఉన్న చోటే నాకు అయోధ్య" అని భర్త అడుగుజాడల్లో నడిచింది.ఎన్నో కష్టాలకు కన్నీళ్ళకు ఓర్చుకుంది.రాముడు కష్టాల్లో తోడై నిలిచింది.

ఆ కాలంలో రాజులు ఎందరినైనా వివాహం చేసుకునే ఆచారం ఉన్నా సరే రాముడు 'ఏకపత్నీ వ్రతుడు'గా జీవించాడు. సీత వైపు మాత్రమే ఆయన మనసు లగ్నమై ఉండేది. పరాయి స్త్రీ నీడను తాకకుండా సీతే సర్వస్వంగా జీవించాడు.సీతాదేవి కూడా రావణుడి లంకలో బంధీగా ఉన్నప్పుడు, రావణుడు ఎన్ని ప్రలోభాలు పెట్టిన రాముడిపై ఉన్న భక్తిని, ప్రేమను,నమ్మకాన్ని వీడకుండా 'పతివ్రత'గా నిలిచింది.ఈ రకంగా ఏకపత్నీవ్రతం, పతివ్రత ధర్మాన్ని లోకానికి చాటారు సీతారాములు.

సీతరాములు ఇరువురు కష్ట సమయాల్లో ఒకరికొకరు మానసిక ధైర్యాన్ని ఇచ్చుకుంటూ ధర్మ మార్గంలో సాగారు. ఇంట్లో ఆర్థిక సామాజిక అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు,వ్యాపార రంగంలో నష్టాలు వచ్చి భర్త సర్వస్వాన్ని కోల్పోయినప్పుడు రాముడి కష్టములో సీతలా భార్య భర్తకు ధైర్యం ఇచ్చి అండగా నిలబడాలనే తత్వాన్ని రామాయణం మనకు బోధిస్తుంది.ఈ ఆధునిక సమకాలీన సమాజంలో

ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-1, (Jan/Feb/Mar), 2026

భార్యాభర్తల మధ్య ఉండవలసిన ప్రేమ, సహనం,ఓర్పు నమ్మకం,ఒకరినొకరు అర్థం చేసుకునే గుణాలకు సీతారాములే ఆదర్శనీయం.

**2.6. అన్నదమ్ముల అనుబంధం :**

రామ లక్ష్మణ భరత శత్రుఘ్నుల అనుబంధం ఈనాటి అన్నదమ్ములకు ఆదర్శనీయం.రాముడికి రాజయ్యే అన్ని అర్హతలు ఉన్నా సరే తమ్ముడు భరతుడు కోసం రాజ్యాన్ని త్యాగం చేశాడు.రాముడు వనవాస సమయంలో తన వెంట రావద్దని వారించిన వినకుండా అన్న సంరక్షణార్థం లక్ష్మణుడు రాముడి వెంట నడిచాడు. భరతుడు తన అన్న రాముడు లేని సింహాసనం తనకు వద్దంటూ రాముని పాదుకులకు పట్టాభిషేకం చేసి అన్న సూచనలతో రాజ్యాన్ని కంటికి రెప్పలా కాపాడాడు.

ఈనాటి సమాజంలో చాలామంది అన్నదమ్ముల ఆస్తులు పంపక విషయంలో, తల్లితండ్రులు బాధ్యత తీసుకోవడంలో ఎంత క్రూరంగా ప్రవర్తిస్తున్నారో రోజు చూస్తున్నాం.అన్నదమ్ములు ఒకరు అనారోగ్యంతో ఉంటేనో,వ్యాపారంలో దెబ్బతిన్నాడనో,ఆడపిల్లలతో ఉన్నాడనే కారణంతోను ఒక్క సెంటు భూమి ఎక్కువ, మిగతా అన్నదమ్ముల కంటే వేరే సోదరుడికి తండ్రి ఇస్తే దానికి కూడా ఓర్చుకోలేక కోపాలు,గొడవలు, కేసులు, కోర్టులు చివరికి ప్రాణాలు తీసుకోవడానికి కూడా సిద్ధమవుతున్నారు. మరల ఈ అన్నదమ్ములు రాజ్యాన్ని తమ్ముడు కోసం త్యాగం చేసిన రాముడు గుడికి వెళ్లి కోర్టు కేసులో నేను గెలిచేటట్లు ఆశీర్వదించు రామా అని దండం పెట్టి, మొక్కలు మొక్కుతారు.ఇది ఎంత దౌర్భాగ్యం. ఇలాంటి పరిస్థితులు అన్నదమ్ముల మధ్య రాకుండా ఉండాలంటే రాముడు గుడికి వెళ్తే కాదు రామాయణ తెలుసుకుంటే రాముని తత్వం తెలుస్తుంది. అన్నదమ్ముల మధ్య సహకారం త్యాగబుద్ధి పెరిగి అనుబంధం వెల్లువిరుస్తుంది.

**2.7 స్వామి - సేవకబంధం (రామాంజనేయ తత్వం)**

ఒక సేవకుడు యాజమాని పట్ల ఎంత వినయంగా నమ్మకంగా ఉండాలో హనుమంతుడు ద్వారా నేర్చుకోవాలి. రాముడికి హనుమంతుడు నమ్మిన బంటు.రామసేవకై తన జీవితాన్ని అంకితం చేశాడు. "నేను రాముని దాసుడను" (దాసోహం కోసలేంద్రస్య) అని చెప్పుకోవడంలో ఆయన పరమానందం పొందాడు. సీతారాములు కష్టానికి చలించి, వారిని ఏకం చేసి వారి జీవితాలను సుందరమయం చేసిన మహా భక్తుడు సేవకుడు శ్రీ ఆంజనేయుడు. ఎదుటివారి కష్టం చూసి చలించి స్పందించే హనుమంతుడి లాంటి హృదయం

ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-1, (Jan/Feb/Mar), 2026

అందరికీ ఉండాలి. సమాజంలో ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను, సేవలను ఎటువంటి స్వార్థం లేకుండా, అంకితభావంతో నిర్వర్తించాలనేది దీని ద్వారా తెలుస్తుంది.ఎంతటి ఉన్నత స్థానానికి ఎదిగినా, ఎంతటి జ్ఞానాన్ని సంపాదించినా ఒదిగి ఉండాలనే గొప్ప గుణాన్ని ఆయన సమాజానికి నేర్పారు.హనుమంతుడు నమ్మకానికి ప్రతిరూపం.బలముండి వినయం, జ్ఞానముండి నిగర్వం, శక్తియుండి సేవాతత్పరత కలిగి ఉండడమే ఒక ఉత్తమ మానవుని లక్షణమని హనుమంతుడు రామాయణం ద్వారా సమాజానికి ఇచ్చిన పరమ సందేశం. లక్ష్య సాధనకు పట్టుదల శారీరక బలం మాత్రమే సరిపోదు. సమయానుకూలంగా బుద్ధి కుశలత ఉండాలి.అవసరమైన చోట శక్తిని ప్రదర్శించాలి. భయాన్ని విడిచి పెట్టాలి. సమయస్ఫూర్తి ఉండాలి ఇవన్నీ కలబోసిన వ్యక్తిత్వవికాసం ఆంజనేయుడు.

ఈ విధంగా రామాయణంలో ప్రతి సన్నివేశం ప్రతి పాత్ర మనకు ఎప్పుడు ఎలా ఉండాలో, ఎలా ఉండకూడదో నేర్పిస్తుంది. రామాయణం మనకు కేవలం పూజించడానికే కాదు, పరిశీలించి మన జీవితాన్ని సరిదిద్దుకోవడానికి ఉపయోగపడుతుంది. అందులోని సత్యం, ధర్మం, ఓర్పు, నైతికత, క్రమశిక్షణ వంటి విలువలను మన దైనందిన జీవితంలో అలవర్చుకుంటే, అది మనల్ని ఒక పరిపూర్ణమైన మానవుడిగా తీర్చిదిద్దుతుంది. రామాయణం లాంటి సాహిత్యం మన విద్యా విధానంలో పాఠ్యప్రణాళికగా ప్రవేశపెట్టి వాటిని ఉపాధ్యాయులు, అధ్యాపకులు విద్యార్థులకు సరైన రీతిలో ఆధునిక సామాజానికి అన్వయం చేస్తూ బోధిస్తే విద్యార్థుల వ్యక్తిత్వం వికసింపబడుతుంది. విద్యా వ్యవస్థ నుండి ఆ విద్యార్థులు సమాజంలోకి వచ్చిన తర్వాత బాధ్యతగల మంచి పౌరులుగా జీవించడమే కాకుండా సామాజిక అభివృద్ధికి తోడ్పడతారు.

**ఆధార గ్రంథాలు**

వాల్మీకి రామాయణం - అద్దంకి శ్రీనివాస్
సంస్కృత సాహిత్య చరిత్ర - ముదిగొండ సుజాత రెడ్డి,ముదిగొండ గోపాల్ రెడ్డి
ప్రవచనాలు - గరికిపాటి నరసింహారావు
శ్రీమద్రామాయణ కల్పవృక్షం - విశ్వనాథ సత్యనారాయణ
రంగనాథ రామాయణం - గోనబుద్ధారెడ్డి
యువత కోసం రామాయణం - వివేక్